ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 20, నవంబరు, 2014

ఎస్.ఎల్.బి.సి. పనుల పురోగతి, శ్రీశైలం ద్వారా కృష్ణా నది నీటి వాడకం, ప్రతిపాదిత ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గురువారం సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు కె.జానారెడ్డి, మంత్రులు టి.హరీష్‌రావు, జగదీష్ రెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, కాంగ్రేస్ పార్టికి చెందిన ఎంపి సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పద్మావతి,బిజేపి ఎమ్మెల్యే సున్నం రాజయ్య, వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఎంఐఎం ఎమ్మెల్యే బలాల, టిఆర్ఎస్ ఎంపిలు బూర నర్సయ్య, బాల్క సుమన్, ఎమ్మెల్యేలు ప్రభాకర్ రెడ్డి, గొంగిడి సునిత, శేఖర్ రెడ్డి, కిశోర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఎస్.ఎల్.బి.సి. టన్నెల్ పనులు త్వరగా పూర్తి చేయాలని, దుర్భిక్షం నెలకొన్న నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు కృష్ణా నీటిని అందించే ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం